05ATP11_05ATP11.qxd 11-02-2026 PM 11:36 Page 1



# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న లెప్రసీ టీబి ఆఫీసర్ డాక్టర్ జయలక్ష్మి



చీర, దుప్పటి, ప్లేటు, గ్లాసు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని రోటరీక్లబ్‌లో బుధవారం స్పర్శ, కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జరుగుతున్న పక్షోత్సవాల్లో భాగంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 23 మంది కుష్టువ్యాధిగ్రస్తులకు ఎంసిఆర్ చెప్పులు, దుప్పటి, చీరలు, ప్లేటు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా లెప్రసీ టీబి ఆఫీసర్ డాక్టర్ జయలక్ష్మి, డిఎన్ఎంఒ గంగాధర్‌రెడ్డి, పారామెడికల్ ఆఫీసర్ నాగన్నలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుష్టువ్యాధి వంశం పారంపర్యంగా వచ్చే వ్యాధికాదని ఇది "మైకు బాక్టీరియం లేప్రే" అనే బ్యాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి అన్నారు. కుష్టువ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుందని, కుష్టువ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి బహిర్గతం కావడానికి 3 నుంచి 5 సంవత్సరాలు పడుతుందన్నారు. కుష్టువ్యాధిని ఎండిటి వలన పూర్తిగా నయం చేయవచ్చున్నారు. ఒకటి నుండి ఐదు మచ్చలు ఉంటే పిబి అని, ఆరు నెలలు మందులు, 5 పైబడిన మచ్చలుంటే ఎంబి అని 12 నెలలు చికిత్స అందిస్తారన్నారు. ఇది పూర్తిగా నయమవుతుందన్నారు. ప్రారంభ దశలోనే కనుగొంటే అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చన్నారు. చికిత్స తీసుకున్న వారిలో కానీ చికిత్స పూర్తి అయిన వారిలో కానీ రోగులలో అంగవైకల్యం ఉంటే శస్త్రశిక్ష ద్వారా సరి చేయవచ్చునని తెలియజేశారు. కుష్టువ్యాధితో బాధపడుతున్న వారిని మన కుటుంబ సభ్యులుగా భావించి వారిని సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి వారికి తగిన చికిత్స అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని మహాత్మాగాంధీ కలలు కన్నా కుష్టువ్యాధి రహిత భారతదేశాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్, రిటైర్డ్ పిఎంఒ సత్యప్రసాద్‌రెడ్డి, తాడపత్రి డిపిఎంఒ బి.బాలఓబులు, పి.రామచంద్ర, బి.రామదాసు. తాడిపత్రి యుపిఎస్‌సి డాక్టర్లు శంకర్, పుల్లయ్య, సునీల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం అలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే గణపతిపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశన, వాస్తుపూజ, అగ్ని ప్రతిష్ఠాపన, గణపతిహోమము. షోడశ గణపతి హవనము, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవాచనము, మండపారాధన, భేరిపూజ, భేరి తాడనము, ధ్వజారోహణము, గ్రామ బలిహరణ, చిత్రగోపుర సేవ, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యాశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు.

## కాలువకు మరమ్మతులు చేపట్టాలని వినతి



ఇఒఆర్‌డికి వినతిపత్రం అందచేస్తున్న ఎంఆర్‌సిఎప్ నాయకులు

యాడికి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

యాడికి మండల కేంద్రంలోని లాలప్ప కాలనీలో ఎల్ఐసి రమణ ఇంటి వద్ద కాలువ తగ్గు బడిపోయి కాలవలో నీరు అంతా రోడ్డుపైకి వస్తుందని కాలువ కొద్దిగా ఎత్తు పెంచి మరమ్మతులు చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాబు ఆధ్వర్యంలో బుధవారం ఇఒఆర్‌డి శశికళకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమి స్కూల్ వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కాలువ నిండిపోయి రోడ్డు పైకి నీరు వచ్చి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాగే ఇక్కడ ఉన్న శివాలయంలో నుంచి వచ్చే నీరు రోడ్డు పైకి వస్తోందని ఈ నీరుకు ఒక పైపు అమర్చి నీరు రోడ్డుపై రాకుండా కాలువ ఎత్తు పెంచి మరమ్మతులు చేయాలని కోరారు. కాలువలను శుభ్రపరిచిన తరువాత ఆ చెత్తను త్వరగా ఎత్తివేయాలని లేదంటే ఆ చెత్త తిరిగి కాలువలో పడి నిండిపోతుందని వీటిని దృష్టిలో వుంచుకుని మరమ్మతులు చేయాలని ఆయన కోరారు.

## మండల ఏఒగా సురేష్‌రెడ్డి బాధ్యతలు



యల్లనూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

యల్లనూరు మండల వ్యవసాయాధికారిగా సురేష్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తూ బదిలీపై యల్లనూరు మండలానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పంటల సాగుపై తగిన సూచనలు, సలహాలు అందచేస్తామని ఆయన తెలిపారు.

## పైపులైన్‌కు మరమ్మతులు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 27వవార్డు ఆసుపత్రిపాలెంలో తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టారు. తాగునీటి పైపులైన్ లీకేజి అవుతూ నీరు బయటికి వస్తుండడంతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ రేష్మా పర్వీన్ బుధవారం పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు.



పైపులైన్ లీకేజి పనులను చేపడుతున్న దృశ్యం

## శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ధ్వజారోహణలో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామ లింగేశ్వర స్వామి, శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారిని బుధవారం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి దర్శించుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన స్వామివారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆలయ అర్చకులు జె.సి ప్రభాకర్‌రెడ్డికి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, మహేష్‌శర్మ, రవిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గది పైకప్పు పెచ్చులూడి విద్యార్థులకు గాయాలు



స్కూల్ పై కప్పు పడడంతో బలమైన గాయాలతో రోహిత్,

నల్లచెరువు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బిల్డింగ్. పై కప్పు ప్రమాదం చోటుచేసుకుంది. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న సమయంలో తరగతి గది పైకప్పు అకస్మాత్తుగా పెచ్చులూడి కూలిపోవడంతో కొద్దిమంది విద్యార్థులకు గాయపడ్డారు. ఈ ఘటనలో 8వ తరగతి విద్యార్థి రోహిత్‌కు తీవ్ర గాయాలు కాగా, మనీష్ అనే మరో విద్యార్థికి స్వల్ప గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన విద్యార్థి రోహిత్ ను హుటాహుటిన పాఠశాల విద్యాశాఖ అధికారి తిరుపాల్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు కలసి 108 వాహనం ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం విద్యార్థికి చికిత్సలు చేసిన వైద్యులు ప్రమాదం ఏమీలేదని చెప్పడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది ఇలా ఉండగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ స్కూల్ భవనాలు మరమ్మత్తులు చేయకుండా గదులలో పాఠాలు ను చెప్పరాదని పాఠశాల గదిలను మరమ్మతులు చేసి విద్యా బోధన తల్లిదండ్రులు కోరారు.

## మహా శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు

నల్లచెరువు,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

తిమ్మమ్మ మర్రిమాను (గుటిబైలు) గ్రామంలో. అనాదిగా జరిగే పండుగ తిమ్మమ్మ మాంబా మహాశివ రాత్రి ఉత్సవాలు జయప్రదం చేయాలని తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు బుధవారం పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు బసీర్ అహ్మద్ నివాసం లో అయన మాట్లాడుతూ...ఈ ఏడాది ఎన్నడు లేని విధంగా పెద్ద ఎత్తున ఈశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఈ నెల 14,15,16 తేదీలలో జరిగే ఉత్సవాలలో కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగింది. మీరు అందరూ కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు పాల్గొని శివానుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగభూషణ్ నాయుడు, సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్.ఎద్దుల ఆంజనప్ప. చేనేత సంఘము రాష్ట్ర కార్యదర్శి జక్క లక్ష్మీనారాయణ , తాటిచెర్ల బావాజీ, రామాంజనేయులు. గ్రామ కమిటీ కన్వీనర్ బూసిపల్లి నరసింహారెడ్డి. క్లస్టర్ ఇంచార్జ్ వైసీ రమణారెడ్డి. గ్రామ కమిటీ వైస్ చాంద్ భాషా. నాసు నరసింహులు.దేవలం వేణు. బూతు కన్వీనర్ శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ వెంకటరమణ, గంగులప్ప , రామానుజులు ,లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధ మహిళ మెడలో గొలుసు అపహరించిన దుండగులు

కనగానపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని బద్దలాపురం గ్రామానికి చెందిన నారాయణమ్మ వృద్ధురాలు బుధవారం మధ్యాహ్నం అదే గ్రామం బస్టాండ్ వద్ద ఉన్న ఆమె తోటలో కూర్చొని ఉండగా ఇద్దరు వ్యక్తులు బైక్ లో వచ్చి తాగడానికి నీళ్ల ఇవ్వాలని అడగగా తను తెచ్చుకోలేదని చెబుతుండగానే దుండగుడు ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని ద్విచక్ర వాహనంలో పారిపోయారు. బాధితురాలు వారి బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా




ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ముందు బుధవారం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ దేశంలోని నిరుపేదల వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చిందన్నారు. ఈ పథకానికి "వి బి జీ రాంజీ" అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితిపై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యమన్నారు. ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార పక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గమన్నారు. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదాతథంగా అమలు చేయాలన్నారు. అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఒకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమములో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు సి.పెద్దిరాజు, బాలు, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు పెద్దన్న, చేతివృత్తిదారుల సమైక్య మండల అధ్యక్షులు సి.ఓబుళపతి, దేవరాజు, నడిపి నారాయణ, రాజు, బాల రంగప్ప, డ్రైవర్ ఓబులేసు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కేతిరెడ్డి పెద్దారెడ్డి



నిశ్చితార్థవేడుకలో పాల్గొన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సి.సి. కొత్తకోట గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు రెడ్డివారి శంకర్‌రెడ్డి కుమార్తె భావన నిశ్చితార్థ వేడుకకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేరవెరిన దశాబ్దాల కళ నెరవేరబోతుందని గ్రామ ప్రజలు ఆనంద భాష్పాలు



ఓరువాయి గ్రామంలో త్రాగునీటి పైప్లైన్లకు ప్రారంభిస్తున్న దృశ్యం

నల్లచెరువు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలపరిధిలోని ఓరువాయు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్యతో ప్రజలు అనునిత్యం సతమతమవుతూ ఏ ఒక్కఇంటికి నీటి కలెక్షన్లు లేక ప్రభుత్వ బోరు నుండి నీటిని తెచ్చుకునేవారు.సమస్యను స్థానిక నాయకులు నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెంటనే స్పందిస్తూ ఆయన ఆదేశాలు మేరకు మండల నిధులతో సుమారు 6 లక్షల రూపాయలు పైపు లైన్ పనులకు నిధులు మంజూరు చేశారు. బుధవారం ఓరువాయిలో స్థానిక నాయకులతో కలిసి అధికారులు పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన తమ సమస్య పరిష్కారం కాలేదని తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు. ఎంపీపీ రమణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మండల అధ్యక్షుడు కదిరి సారి దేవేంద్ర గౌడ్. నాగిరెడ్డి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధుశ్రీ. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాచానపల్లి పిఎసి పరిధిలోని రైతులకు ఎరువుల పంపిణీ





రైతు కామారుపల్లి జనార్దన్‌రెడ్డికి ఎరువులు అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పిఎసిఎస్ లో రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేయడంతోఈకార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాచానపల్లి పిఎసిఎస్, చైర్మన్, పాముర్రాయ్ రఘు మరియు డైరెక్టర్లు ఎం శ్రీనివాసులు, బండి నారాయణప్ప,మరియు మానిటరింగ్ ఆఫీసర్ ఎం నాగమణి, సీఈవో శ్రీనివాసులు హాజరై య్యారు. విశిష్ట అతిథు లుగా ఏడిఎ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ కుమార్, ఏఈఒ మురళి కృష్ణ,హాజరైనారు ఇందులో భాగంగా చైర్ పర్సన్ రఘు మాట్లాడుతూ రాచానపల్లి సహకార సంఘం లోని సభ్యులకు రాబోయే రోజులలో వారికి అవసరమైన నాణ్యమైన ఎరువులను మరియు క్రిమిసంహారిక మందులను సీడ్ ప్రొక్యూర్మెంట్ ఇతరత్రా వ్యాపారములను అందుబాటులో కి తెస్తామని రైతు సేవలో ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటాన్నారు.ముఖ్యంగా ఏడిఎ జి ఎం అల్తాఫ్ అలీఖాన్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ కుమార్ పిఏసీని సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం వారు రైతులకు ఎరువులను అందజేశారు. కామారుపల్లి రైతు జనార్దన్ రెడ్డికి యూరియా బస్తాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను, ఇంటింటి చెత్త సేకరణను తనిఖీ చేసిన ఎంపీడీవో





యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీఓ

అనంతపురం రూరల్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను, ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ దివాకర్ పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి తో కలిసి బుధవారం తనిఖీ చేసి, సర్వే వివరాల గురించిసచివాలయ సిబ్బందిని ఆరాతీశారు. సర్వేలో కుటుంబంలోని వారి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీఓ సూచించారు. ఒక్క సర్వే నిర్వహించడానికి ఎంత సమయం పడుతుందని సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఒక సచివాలయ ఉద్యోగి రోజుకు 25 గృహాలను సర్వే చేయాలని ఆదేశించారు. పంచాయతీలో పర్యటించి గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ పనులను పరిశీలించి, ప్రతిరోజు ఇంటి వద్దకు వచ్చి పంచాయతీ కార్మికులు తడి పొడి చెత్త సేకరణ చేస్తున్నారా లేదని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలనుంచి సేకరించిన తడి పొడి చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి నిలువ చేయాలని పంచాయతీ కార్మికులకు ఆయన తెలియజేశారు. అనంతరం ఆయన గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి వెళ్లి అక్కడ చెత్తను ఏ విధంగా నిలువ చేస్తున్నారో అనే వాటిని పరిశీలించారు ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏడిఎ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్.



రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలోని ప్రతి రైతు తప్పకుండా విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏడిఎ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలియజేశారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కొడిమి మరియు నరసనాయనికుంట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి వెంకటకుమార్ ఆధ్వర్యంలో అనంతపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.ఎం అల్తాఫ్ అలీ ఖాన్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం వారు జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను (ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేసుకోవాలని,అలాగే ఫార్మర్ యప్ ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా, అలాగే పంట నమోదు కార్యక్రమం ప్రతి రైతు చేసుకోవాల్సిందిగా కోరడమైనది అలాగే కిసాన్ డ్రోన్ అద్దెకు కావలసిన రైతులు యుబరైజేషన్ కిసాన్ డ్రోన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని మీరు ఆ యాప్ మీకు అద్దెకు కిసాన్ డ్రోన్ ఏ తేదీన ఎప్పుడు కావాలనో అందులో సమాచారం పొందుపరిచి అద్దెకు తీసుకోవచ్చాన్నారు. మండల వ్యవసాయ అధికారి ఆవుల వెంకట కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతుకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ను బట్టి రైతుకు సబ్సిడీలు కానీ పనిముట్లు కానీ పంట కొనుగోలు గాని ఎరువుల సబ్సిడీకి పురుగు మందులు విత్తనముల సబ్సిడీకి ప్రతిదానికి కూడా రైతు విశిష్ట సంఖ్యఎంతోముఖ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బ్యాళ్ళ మురళీకృష్ణ గ్రామ ఉద్యాన సహాయకులు సాయి ప్రమోద్ రాప్తాడు మార్కెట్ యార్డ్ సభ్యులు అనిల్ చౌదరి, టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఎంపీ బీకే పార్థసారథి లేఖ

పెనుకొండ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)



హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథి బుధవారం లేఖ రాశారు. లేఖ వివరాలను పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయం నుండి పత్రికలకు వెల్లడించారు. ఈ లేక ద్వారా కేంద్ర మంత్రికి తెలిపిన వివరాలు బెంగళూరు నుండి విజయవాడ వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవ ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. బెంగళూరు నుండి విజయవాడ వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవను తిరుపతి, అనంతపురం, ధర్మవరం, నరసరావుపేట, గుంటూరు మార్గాల మీదుగా ప్రారంభించాలని, ఈ ప్రతిపాదన మీదృష్టికి ఈ లేఖ ద్వారా తెస్తున్నామని తెలిపారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన అంశమని భావిస్తున్నాను. ఈప్రతిపాదిత రైలు సేవలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవి, ఈ మార్గం ద్వారా అనంతపురం విజయవాడ ప్రాంతాల మధ్య రైల్వే అనుసంధానం గణనీయంగా మెరుగుపడుతుంది. ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రత్యక్ష రైలు సేవలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఈ కొత్త వందే భారత్ రైలు ప్రారంభమైతే ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అవకాశాలు లభిస్తాయి. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు దక్షిణ భారతదేశంలో మంచి విజయాలు సాధించాయి. ప్రయాణికుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో, అనంతపురం – విజయవాడ మార్గంలో కూడా ఈ సేవలను ప్రారంభిస్తే, ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు విస్తృతం గా మెరుగుపడతాయి. ఈ మార్గం ద్వారా అనేక పట్టణాలు, విద్యాసంస్థలు, వ్యాపార కేంద్రాలు అనుసంధానమవుతాయి. అనంతపురం జిల్లా ఆర్థికంగా, సామాజికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఈ నేపథ్యంలో మెరుగైన రైల్వే సదుపాయాలు కల్పించడం అత్యవసరం. వందే భారత్ వంటి ఆధునిక రైలు సేవలు అందుబాటులోకి వస్తే, ప్రజల ప్రయాణ సమయం తగ్గి అభివృద్ధి వేగవంతమవుతుంది. కావున, ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, బెంగళూరు నుండి విజయవాడ వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును పై పేర్కొన్న మార్గంలో ప్రారంభించాల్సిందిగా మనవి చేస్తున్నాను తెలిపారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ స్మారక దినోత్సవం

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


పండిట్ దీన్ దయాళ్ చిత్రపటం వద్దనివాళులర్పిస్తు న్నబీజేపీనాయకులు

పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో దీన్ దయాళ్ స్మారక దినోత్సవాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ఆదేశాల మేరకు బుధ వారం సమర్పణదివస్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. 1968 ఫిబ్రవరి 11న పరమపదించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ స్మారక దినాన్ని దేశవ్యాప్తంగా సమర్పణ దివస్ గా ఆచరిస్తూ ఆయన దేశానికి చేసిన సేవల గురించి వారు స్మరించుకున్నారు. భారతీయ జనసంఘ్ ప్రముఖ నాయకుడిగా గొప్ప రాజకీయ తత్వవేత్తగా ఏకాత్మకి మానవతావాదం సిద్ధాంత ప్రతిపాదకుడిగా ఆయన అందించిన ఆలోచనలు భారతరాజకీయాలకు మార్గదర్శకంగా నిలిచాయని వారు కొని యాడారు. అదేవిధంగా బీజేపీపార్టీకార్యాలయంలోకూడా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, జిల్లాప్రధానకార్యదర్శి ఓబుళేశు,పట్టణ అధ్యక్షులు జింకాచంద్రశేఖర్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, గొట్లూరు చంద్ర, అనిల్ కుమార్ గౌడ్,ఓంప్రకాశ్ గౌడ్, నబీరసూల్, చంద్రమోళి, సోము నాయక్, రాధమ్మ, మంజుల పాల్గొన్నారు.

# గ్లోబల్ జెన్ సిబిఎస్ఇ పాఠశాల విద్యార్థులను అభినందించిన ఆర్డిఓ

పెనుకొండ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)


గ్లోబల్ జెన్ సిబిఎస్ విద్యార్థులను అభినందిస్తున్న ఆర్డీవో

గ్లోబల్ జెన్ సిబిఎస్ఇ విద్యార్థులను పెనుకొండ ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ బుధవారం అభినందించారు. 2025 నవంబర్ లో నిర్వహించిన నేషనల్ టీచర్స్ కౌన్సిల్, నేషనల్ లెవెల్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష నందు గ్లోబల్ జైన్ సిబిఎస్ ఇ విద్యార్థులు విశేష ప్రతిభను కనపరచి ప్రత్యేకమైన గుర్తింపును పొందారు అని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. 5 వ తరగతికి చెందిన టి ఎస్ స్కందన్ హెచ్ టి నంబర్ 525110 15117 జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు.9వ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. గణిత విభాగంలో నందు 23 మంది విద్యార్థులు బంగారు పతకాలను, సాంఘిక శాస్త్రం నందు 5 గురు విద్యార్థులు రజిత పతకాలను సాధించారు. వీరందరినీ పెనుకొండ ఆర్ డి ఓ కార్యాలయం నందు అభినందించారు ,ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, తల్లితండ్రులను, పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు డైరెక్టర్స్ ను కరస్పాండెంట్ శ్రీనివాసులు అభినందించారు.

# వైభవంగా శ్రీఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టన




విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న రాజకీయ నాయకుల దృశ్యం

రొళ్ల ఫిబ్రవరి11 ప్రభాతవార్త: మండలంలోని మారుతి కాలనీలో స్థానికుల ఆధ్వర్యంలో శ్రీభక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన బుధవారం వైభవంగా జరిగింది.మూడు రోజులుగా వేద పండితుల మంత్రోచ్చా రణల మధ్యన పూజలు కొనసాగగా చివరి రోజు హోమం,విగ్రహ ప్రతిష్టాపన కన్నులపండువగా సాగింది.విగ్రహ ప్రతిష్టాపన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చివరగా ఆలయ కమిటీ ద్వారా భక్తులకు అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పిటిసి సన్న తిమ్మప్ప,కన్వీనర్ ఈరన్న,రమేష్ ,రామకృష్ణ, ఉగ్రే గౌడ్, భరత్,కృష్ణారెడ్డి,ప్రసన్నకుమార్, నాగేష్,రమేష్, శశి కుమార్,తదితర స్థానిక రాజకీయ నేతలు పాల్గొన్నారు.

# నిర్వహణ లోపంతోనే త్రాగినీటి సమస్య


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వజ్రకరూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని కొనకొండ్ల గ్రామం లో తలెత్తిన త్రాగు నీటి సమస్య పై వాస్తవాలను వివరిస్తూ బుధవారం తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలతో పాటు మండల నాయకులతోకలిసి మండలకేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ నిర్వహణలోపంతోనే గ్రామం లో తాగునీటి సమస్య తలెత్తిందన్నారు.గతవైసీపీ ప్రభుత్వ పాలనలో జల జీవన్ మిషన్ కింద చేపట్టినపనులను పూర్తి చేయకపోవడం వలనే నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. సత్యసాయి మంచి నీటిపథకం సిబ్బందికి ఎటువంటిసమాచారం ఇయ్యకుండా, వారి అనుమతు లు లేకుండానే గ్రామపంచాయతీ సిబ్బంది ఇష్టానుసారంగా కోళాయిలు వేయడంవల్ల సమస్యతలెత్తింది తప్పత్రాగినీటి సమస్య ఎక్కడా లేదన్నారు. చెరువులు కుంటలను నీటితో నింపి వేలాది ఎకరాలకు నీరు అందించిన ఘనత ఆర్థిక శాఖ మంత్రిపై కేశవ్ కు దక్కుతుందన్నారు. అధికారంలోకి రాగానే గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించేందుకు ఓహెచ్ఆర్ నిర్మిస్తూ, పైపులైన్లపై ఏర్పాటుపై ప్రత్యేకదృష్టి సారించారన్నారు. కొనకొండ్లలో భవిష్య త్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారన్నారు. గ్రామపంచాయతీలో అవినీతి పేరుకుపోయిందని తెలిపారు. జల జీవన్ మిషన్ కింద కొంతమందికి కొళాయికనెక్షన్లు ఇచ్చి మరికొందరు కి ఇవ్వకపోవ డం వల్లనే ఆందోళన చేశారు తప్ప ఇక్కడ నీటి ఎద్దడి లేదన్నారు. సత్యసాయి ట్యాంకు నుంచి రోజుకు గ్రామానికి ఆరు నుంచి ఏడు లక్షలు లీటర్ల వరకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్నమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ప్యాపిలి నాగేంద్ర, దస్తగిరి, మోహన్ రావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నజీర్, ఆంజనేయులు, వన్నూరు స్వామి, మాజీ ఎంపీటీసీ నాగన్న, నాయకులు రాధాకృష్ణ, గురు, వడ్డే రమేష్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి హేమావతి సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## ముస్తాబు అవుతున్న దేవాలయం



అమరాపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన హేమావతి హెంజేరుసిద్దేశ్వర స్వామి శివరాత్రిబ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవదాయ శాఖ ఈవోనరసింహారాజు, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి మానవాకృతిలో దర్శనమిచ్చే ఈశ్వరుని దర్శించుకోవడం విశేషం. బ్రహ్మోత్సవాలను ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం, అఖండపూజ, భజన, 16న భాను పల్లకి ఉత్సవం, 17న అగ్నిగుండం, 18నసినిమాను ఉత్సవం, 19నచిన్న రథోత్సవం, 20న బ్రహ్మరథోత్సవం కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు వారు పేర్కొన్నారు. చిన్న రథోత్సవాన్ని సిరా తాలూకా దొడ్డ హులీకుంటే గ్రామానికి చెందిన సిద్దయ్య గౌడ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రస్తుతం నూతనంగా నిర్మాణదా తలు దొడ్డ హులికుంట గ్రామానికి చెందిన బి ఈ బేస్కమ్ నిర్దేశకులు హెచ్ ఓ శ్రీరామేగౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు. హలుకూరు గ్రామానికి చెందిన బెంగళూరులో స్థిరపడిన శ్రీధర్ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఏటాలాగే భక్తులకు మినీరల్ త్రాగునీరు, మజ్జిగ అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీ సిద్దేశ్వర స్వామిఅన్నదాసోహ కేంద్రం నందు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు హేమావతి అశ్వత్ నారాయణ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అగ్నిగుండం సందర్భంగా విచ్చేసే భక్తులకు ప్రత్యేకంగా దాసోహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్య పనులు మరియు ఇతర మౌలిక వసతులు కల్పించడానికి స్థానిక నాయకులు కృషి చేస్తున్నారు.

# బిటి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎన్డీఏ కూటమి నాయకులు

సోమందేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


బిటి రోడ్డు నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో కూటమి నాయకులు

మండలంలోని పిందనావురం మెయిన్ రోడ్ నుండి రేణుకా నగర్ వరకు గత ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీలో భాగముగా రూ. 45,00,000 లక్షల రూపాయలతో బిటి రోడ్ నిర్మాణంకు బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ ఆశీస్సులతో ఆదేశాలతో నేడు ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యములో భూమి పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు,టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సిద్ధలింగప్ప, భానుకీర్తి,సంజీవ రెడ్డి, నీరుగంటి చంద్ర శేఖర్,శరత్ చంద్ర రెడ్డి,ఈదులబాలపురం సర్పంచ్ రామక్క,కాంట్రాక్టర్ ధనుజయ్ నాయుడు, డి.ఈ.వెంకటరమణ, జే.ఈ.రవికుమార్,జనసేన నాగరాజు,బీజేపీ మండల కన్వీనర్ మంజునాథ్, మద్దిలేటి,రమేష్, అనసూయమ్మ,సుజాతమ్మ , టీడీపీ పంచాయతీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుకానగర్ గ్రామస్థులు మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్ నిర్మాణ్నా కోసం అనేక పోరాటాలు చేసినప్పటికీ రోడ్ నిర్మాణం జరగలేదు అని,గత ఎన్డీఏ కూటమి యం.ఎల్.ఏ అభ్యర్థి సవితమ్మ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు నేడు తారు రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉంది అని తమ ఆనందం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

-జాతీయ రహదారిలో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


తీవ్రంగా గాయపడిన వెంకటేశులు

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం మాళాపురం గ్రామం వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేల్పుమడుగు గ్రామానికి చెందిన వెంకటేశులు తీవ్రంగా గాయపడ్డాడు. వెంకటేశులు తన ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళుతుండగా బళ్లారి వైపు నుండి అనంతపురంకు వెళుతున్న లారీ ఢీకొంది. దీంతోవెంకటేశులుకు తీవ్రగాయాలుకాగా స్థానికులద్వారా సమాచా రం అందుకున్న 108అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకొని వెంకటేశులును ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై అతన్ని జిల్లా కేంద్రఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడినవ్యక్తిని ఆసుపత్రికి తీసుకొచ్చిన సమయంలో వైద్యులు వెంటనే స్పందించి వైద్యం అందించలేదంటూ బాధితుని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది.

# మీ హామీ నెరవేరని కారణంగా...ప్రతి ఉద్యోగి నెల నెలా వేలల్లో నష్టపోతున్నారు

-మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన...హామీలను అమలు పరచండి

-13న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు

గోరంట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రభుత్వం మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులుయాదవ్ తెలిపారు. పాలసముద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయులకు నాడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పిఆర్సి ఆలస్యమవుతున్నా కనీసం పిఆర్సికమిటీకూడా వేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో పిఆర్సి ఇవ్వకపోవడంతో ప్రతిఉద్యోగి నెలనెలా వేలల్లో నష్టపోతున్నారని, నష్టనివారణ చర్యలోభాగంగా మధ్యంతరభృతికూడా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పిఆర్సి కమిటీని నియమించి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్టియు కౌన్సిలర్ దొడ్డం రవీంద్ర మాట్లాడుతూ జిపిఎస్, సిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల చూచికి అనుగుణంగా చెల్లించాల్సిన డిఏలు నాలుగు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పెండింగ్లో ఉన్న డిఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పదవీవిరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయని, పదవీవిరమణ చేసిన ఉద్యోగికి పదవీవిరమణ చేసిన మరుసటి రోజే పదవీవిరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని డిమాండ్చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధా రమణ, గోపికృష్ణ, సుధాకర్రెడ్డి, సలీం, ఈశ్వరప్ప, మనోహరాచారి, గంగరాజు, విజయలక్ష్మి, బసెట్టి ప్రమద, సునీతమ్మ, కాంతామని, సి.విజయలక్ష్మి, రేణుక, జరీనా, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# బత్తలపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ అలజడి

అధికారులు లేకుండా పోయిన రెవెన్యూ కార్యాలయం


బత్తలపల్లి తహసిల్దార్ కార్యాలయం

బత్తలపల్లి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బత్తలపల్లిలో అవినీతి నిరోధక శాఖ అధికా రులు తిష్ట వేశారనే సమాచారంతో రెవె న్యూ కార్యాలయం ఉద్యోగులలో అలజడి రేగింది. బుధవారం ఏసీబీ అధికారులు, విజిలెన్స్ అధికారులు బత్తలపల్లికి వచ్చారనే సమాచారంతో కార్యాలయం లోని ఉద్యోగుల్లో భయాందోళన, అలజడి చెలరేగింది. రెవెన్యూ కార్యాల యంలోని ఉద్యోగుల్లో ఎవరిపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తారో అనే భయంతో మధ్యాహ్నం ఉద్యోగులు కార్యాలయంలో లేకుండా వెళ్ళిపో యారని తెలుస్తోంది.విశ్వసనీయ సమాచారమేరకు రెవెన్యూ కార్యాలయంలో కొందరు ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు వస్తుండడంతో గత 15 రోజులుగా ఏసీబీ అధికారులు ఏ సమయంలోనైనా దాడులు చేయవచ్చుననే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే ఏసీబీ రెవెన్యూ కార్యాల యంపై నిఘా వేసినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం నుంచి సాయంకాలం వరకు కార్యాలయ పరిసరాలలో ఏసీబీ అధికారులు తిష్ట వేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏసీబీ అధికారుల సమాచారం పొక్కడంతో విషయాన్ని పసిగట్టిన రెవెన్యూ అధికారులు అక్కడనుండి నిష్క్రమించినట్లు సమాచారం. అంతేగాక మఠం భూముల్లో అవకతవకలు,వాటి సమగ్ర సమాచారం కొరకు విజిలెన్స్ అధికారులు సైతం బత్తలపల్లికి వచ్చి రెవిన్యూ కార్యాలయంలో రికార్డులు పరిశీలించినట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారులు కార్యాలయానికి రావడంతో ఏసీబీ అధికారులేనని భావించి పలువురు అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకుండా పోయారని తెలుస్తోంది.ఏది ఏమైనా బత్తలపల్లి రెవెన్యూ కార్యాలయంలో అవినీతి పెచ్చు మీరిందని వినిపిస్తోంది. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం విచ్చేసిన వారు సైతం ఎప్పటికైనా ఏసీబీ అధికారులు బత్తలపల్లి రెవెన్యూ కార్యాలయాం పై దాడులు చేయవచ్చునని చర్చించుకోవడం కనిపించింది.

# ఏయిర్ వాల్వ్ నుండి వృథా అవుతున్న తాగునీరు..!

-ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించాలంటున్న స్థానికులు

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త


సత్యం పెట్రోల్ బంకు వద్ద వృథాగా పోతున్న తాగునీరు

పట్టణంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల సత్యం పెట్రోల్ బంకువద్ద తాగునీటి పైప్లైన్కు చెందిన ఏయిర్ వాల్వ్ నుండి నిత్యం తాగునీరు వృథా అవుతోంది. నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ నుండి మండల పరిధిలోని బూదగవి గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే ప్రత్యేక పైప్లైన్ నుండి నిత్యం వేలాది లీటర్ల తాగునీరు వృథాగా రోడ్డుపై పారుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఏయిర్ వాల్వ్ నుండి నీరు వృథా అవుతోందా లేక పైప్లైన్ పగిలిపోయిందో అర్థం కావడంలేదని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఎరువులను సద్వినియోగం చేసుకోండి

పుట్టపర్తి (కలెక్టరేట్), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త


పుట్టపర్తి సింగిల్ విండో అధ్యక్షులు ఎం.వెంకటరాముడు

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి సింగల్ విండో అధ్యక్షులు ఎం.వెంకట్రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ గురువారం పుట్టపర్తి సహకార సంఘం కార్యాలయం నందు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కేవలం పుట్టపర్తి అర్బన్కు చెందిన రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేయడం జరుగుతుం దని, యూరియా కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, 1బి, ఆధార్ కార్డు తీసుకువచ్చి కొనుగోలు చేసుకోవాలని కోరారు.

# గ్రంథాలయాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం..


గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న గ్రంథాలయా చైర్మన్ వడ్డే వెంకట్.

కొత్తచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తామని గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ పేర్కొన్నారు ముందుగా గ్రంథాలయాలజిల్లా సెక్రెటరీ పికమ్మన్న ,గ్రంథా లయ అధికారులు రమేష్ నాయక్ జయరాం, జయ సింహారాజు వడ్డెర సంఘం నాయకులు ఎంవి పాపన్న, పెద్దన్న శ్రీరాములు పలువురు ఆయనకి పూలమాలలు వేసి స్వాగతం పలుకారు శ్రీ సత్యసాయిజిల్లా పుట్టపర్తి పర్యటనలో భాగంగా కొత్తచెరువు గ్రంథాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా గ్రంథాలయంలో పలు రికార్డులను పరిశీలించారు గ్రంథాలయం కు వచ్చే పాఠకులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు అవసరమయ్యే వివిధరకాల కాంపిటీషన్ పుస్తకాలు గ్రంథాలయానికి అందజేస్తామన్నారు జిల్లాలో తొమ్మిది గ్రంథాలయాలు ప్రైవేట్ బిల్డింగుల్లో ఉన్నాయి వాటికి నూతన బిల్డింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.

# కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి కార్మికులను రెగ్యూలర్ చేయాలి

-శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాన్ని పంచాయితీలకు అప్పగించొద్దు

-సర్వసభ్య సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు


కార్మికులతో కలిసి దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి కార్మికులను రెగ్యూలర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. పీఏబీఆర్ డ్యాంలో బుధవారం నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పనిచేసే కార్మికుల సర్వసభ్య సమావేశం జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.ఓబులు కార్మికులతో కలిసి ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను విడుదల చేసి లేబర్ కోడ్స్ ను తిప్పికొడదామని పిలుపునిచ్చారు. శ్రీరామిరెడి తాగునీటి పథకాన్ని పంచాయతీలకు అప్పగించరాదన్నారు. కార్మికులకు బకాయిపడ్డ జీతాలు, పీఎఫ్ వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని క్యూ సి క్యూ ఏ కొత్తగా ప్రవేశపెట్టిన కమిటీను రద్దు చేయాలన్నారు. పాత పద్దతిలోనే జీతాలు కొనసాగించాలని కోరారు. నల్ల చట్టాలను కేంద్రం వెనక్కు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం అధ్యక్షులు ఆర్.ఎర్రిస్వామి, మాజీ అధ్యక్షులు బి.నాగరాజు, మాజీ కార్యదర్శి ఎస్.రామాంజినేయులు, స్టేట్ కమిటీ సభ్యుడు డి.కొండారెడ్డి, కార్మికులు రాజు, ఈశ్వర్, గంగవరం అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం

ఏపీ ఎన్ జి జీవో స్ జిల్లా అధ్యక్షుడు లింగ రామ్మోహన్

పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త


లింగా రామ్మోహన్

భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12, 2026న జరగనున్న జాతీయ సార్వత్రిక సమ్మె కు సంఘీభావంగా గురువారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ప్రదర్శనలను విజయవంతం చేయాలని ఏపీ ఎన్ జి జీవోస్ జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్, జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయక్లు పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్ జి ఈఎఫ్) మద్దతు ప్రకటించి, అనుబంధ సంఘాలన్నీ సంఘీభావం తెలియజేయాలని కోరారు. రాష్ట్ర ఏపీ ఎన్ జి జి వోస్ సంఘ ఆదేశాల మేరకు సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. సమ్మెకు సంఘీభావంగా ఫిబ్రవరి 12, 2026న మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు, సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా, పట్టణ కార్యవర్గ సభ్యులు వారి వారి శాఖలలో ఉన్న ఉద్యోగులందరినీ ఈకార్యక్రమానికి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతము చేయ వలసినదిగా కోరారు. నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ, పిఎఫ్ఆర్డిఏ చట్టంరద్దు, పెండింగ్ బకాయిల చెల్లింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు, పి ఎస్ యు లు, సొసైటీలకు 62ఏళ్లకు పదవీ విరమణ, సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో-57 అమలు తదితర డిమాండ్లను పూర్తి చేయాలని కోరారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికడతాం ..

- రౌడీ షీటర్ల ఆటలు సాగవు ..
- బైండోవర్లను కఠిన తరం చేస్తాం

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి

పరిగి ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఇసుక అక్రమ రవాణాను అరికడతామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన పరిగి స్టేషన్ కు విచ్చేసి కర్ణాటక సరిహద్దు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాల్సిన తరుణంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఐ రాఘవన్, ఎస్సై రంగడు యాదవ్ తో కలిసి చర్చించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో పరిగి మండలంలోని పైడేటి, శ్రీరంగరాజుపల్లి గ్రామాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అయితే ప్రభుత్వం స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తోందని అయితే కొంతమంది ఆ వెసులుబాటును అలుసుగా చేసుకుని కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీనిపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కట్టడి చేస్తామన్నారు. ఇటీవల పరిగి ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తద్వారా ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఏ విధమైన ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయో విశ్లేషిస్తున్నామన్నారు. అదేవిధంగా కొంతమంది యువకులు వీలింగ్ చేసుకుంటూ హై స్పీడ్ తో ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా సున్నితమైన కుటుంబ తగాదాలను పరిష్కరించేందుకు ఐసిడిఎస్, న్యాయాధికారి తదితర ప్రత్యేకమైన బృందం ఏర్పాటు చేసేలా కలెక్టర్ తో చర్చలు జరుపుతున్నామని, తద్వారా బాధితులకు కౌన్సిలింగ్ ఇచ్చేలా ప్రతి డివిజన్లో ఒక బృందాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రౌడీలు, గుండాలు, రౌడీషీటర్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. బైండోవర్ కేసులను బలోపేతం చేస్తున్నామన్నారు. గతంలో బైండోవర్ కేసుల్లో నామమాత్రపు చర్యలు ఉండేవని అయితే ప్రస్తుతం బైండవర్ కేసులకు స్థానిక తహసీల్దార్ పర్యవేక్షణ లో భారీ గా జరిమానాలు విధించేలా, తద్వారా క్రైమ్ రేట్ తగ్గించేలా చూస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న సమస్యాత్మక రౌడీ షీటర్ల పై పిడి యాక్ట్ కేసులు కట్టడానికి సిద్ధమవుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తే హిందూపురంలో కావడి నాగేంద్ర అనే రౌడీషీటర్ పై ఏ విధంగా ఫైరింగ్ జరిగిందో గమనించుకోవాలని అసాంఘిక శక్తులు, సంఘ వ్యతిరేక శక్తులకు ఎస్పీ తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.

# 13 నుండి హలుకూరులో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

అమరాపురం ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

మండల పరిధిలోని పలుకూరు గ్రామం నందు ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు శివరాత్రి పండుగ సందర్భంగా హలుకూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు ముఖ్య అతిథులుగా అమరాపురం ఎస్ఐ వలీ భాష, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు కిషోర్, గురుపాద, సాగర్, నాగరాజు, ఓంకార్ తెలిపారు. ప్రథమ బహుమతి దాతఅమరాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి దాత హలుకూరు పంచాయతీ మాజీ టిడిపి కన్వీనర్ చన్న బసప్ప అజ్జన కట్టే ఫ్యామిలీ ఆధ్వర్యంలో15వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా టోర్నమెంట్ నందు భోజన వసతిని బోడన్న గారి మహేంద్ర, టీ షర్టు దాతలు మాజీ ఎంపీటీసీ శివకుమార్, మాజీ డీలర్ నాగరాజు, మాజీ డీలర్ శ్రీనివాసులు, మైక్ సెట్ దాతలు ఫిరంగి నాయక గారి ప్రభాకర్,షీల్డ్ దాతలు బంగే గౌడ్ గారి మంజు, సతీష్ లు, కిట్ దాత కెప్టెన్ డ్రిప్ ఇరిగేషన్ డీలర్ వివేక్, షామియానా దాత ఉద్దప్ప గారి హనుమంతరాయ, దివాకర్, గ్రౌండ్ క్లీనింగ్ సహాయకులు శంకర్, జెసిబి ఎస్ చిద వీడి సహకారంతో మరియు మహేంద్ర గ్రానైట్స్ యజమాని నాగభూషణ్, హనుమాన్ ఫర్టిలైజర్స్ యజమాని ఈ నాగరాజుల మరియు హలుకూరు గ్రామ ప్రజలు మరియు యువకులసహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనదలచిన క్రీడా జట్లు 9632 984105, 9900416147, 99 85593374, 8919178844, 767665310 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని వారు కోరారు.

# ఉబరైజేషన్ మీద రైతులకు అవగాహన

అగళి ఫిబ్రవరి11 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

మండల పరిధిలోని కోడిపల్లి అగళి మధుడి తదితర గ్రామాల్లో వ్యవసాయాధికారి నాగరాజు రైతులకు పొలం పిలుస్తోంది అనే కార్యక్రమంలో భాగంగా ఉభరైజేషన్ అనే దానిపై రైతులకు అవగాహన కల్పించారు ఓలా ఉబర్ రాపిడో మాదిరిగా వ్యవసాయంలో కిసాన్ డ్రోన్ ట్రాక్టర్లు ఇతర యంత్ర పరికరాలు కూడా ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చని రైతులకు తెలియజేశారు వాటిని తగిన సమయంలో బాడుగకు తీసుకోవచ్చని తెలిపారు ముఖ్యంగా ఉబరైజేషన్ కిసాన్ డ్రోన్ అనే యాప్ ను ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకొని రైతులు వారి పేర్లు ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ రైతుల వివరాలను ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయితే ఓటిపి వస్తుందని ఓటిపి వచ్చిన తర్వాత లాగిన్ అయితే అక్కడ ఉన్న పరికరాల వివరాలు ఉన్నటువంటి ఓనర్స్ కు మెసేజ్ వెళుతుందని తెలిపారు బాడుగకు ఎన్ని గంటలు ఏ రోజు కావాలో వీటిని వాడుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు కన్వీనర్ తిప్పేస్వామి రైతు మిత్ర గ్రూప్ కన్వీనర్ చెంచు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు స్నాక్స్‌గా గుగ్గిళ్ళు పంపిణీ

అగళి ఫిబ్రవరి11 ప్రభాతవార్త



గుగ్గిళ్ళను విద్యార్థులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బ్యాడిగెర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ అవర్స్ పూర్తయిన తర్వాత హిందీ స్కూల్ అసిస్టెంట్ నయాజ్ రసూల్ విద్యార్థులకు గుగ్గిళ్ళను స్నాక్స్ ను పంపిణీ చేశారు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు.

# భక్తుల సౌకర్యాల కల్పన పై ప్రత్యేక దృష్టి

వజ్రకరూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



గ్రామస్తులతో సమావేశం నిర్వహిస్తున్న సహాయ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్

మండలంలోని ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం జిల్లా సహాయ కమిషనర్ మల్లి కార్జున ప్రసాద్ సందర్శించారు. త్వరలో జరగనున్న మహాశివ రాత్రి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు కల్పించే మౌలిక సౌకర్యాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బందికి సూచించారు.మహిళలు చిన్నపిల్లలు, వృద్ధులకు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పించాలన్నారు. గ్రామ పెద్దలతో ఆలయ పునర్నిర్మాణం పై సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్ తిరుపాల్ యాదవ్, ఈవో ఈవో కృష్ణయ్య, సిబ్బంది లాలేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చదువులే ముద్దు ప్రైవేటు చదువులు మాకొద్దు



కరపత్రాలను విడుదల చేస్తున్న అధ్యాపకులు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే కళాశాలలో తమ విద్యార్థినిలను చేర్పించాలని వారికి ఉచితంగా ఉన్నత విద్యకు బంగారు బాట కల్పిస్తామని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు కళాశాల ప్రాంగణంలో కరపత్రాలను విడుదలచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రైవేటుచదువులు ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చదివిస్తే అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహాలక్ష్మి, సురేఖ, వనతి. అరుణ, పెద్దన్న, రామాంజునరెడ్డి, మల్లికార్జున, ప్రభాకర్, మునిస్వామినాయుడు పాల్గొన్నారు.

# నేడు మాజీ మంత్రి రఘువీరా జన్మదిన వేడుకలకు తరలిరండి

అమరాపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యుడు మాజీ మంత్రి రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలను మడకశిరలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు గురువారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు అమరాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురుమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిద్రగట్ట శ్రీనివాస్, కరిదాసనహట్టి దేవరాజ్ యాదవ్, గొల్లమారనపల్లి శివన్న తదితరులు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రఘువీరారెడ్డి అభిమానులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# మార్చి1న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ మెగాక్యాంపు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



క్యాన్సర్ నిర్ధారణ క్యాంపు కరపత్రాలను విడుదల చేస్తున్న యువర్స్ ఫౌండేషన్ సభ్యులు

యువర్స్ పౌండేషన్ ఆద్వర్యంలో శంకర క్యాన్సర్ ఫౌండేషన్ సౌజన్యంతో మార్చి1న నిర్వహించే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ మెగా క్యాంపును సద్విని యోగం చేసుకోవాలని యువర్స్ పౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలా నాగేంద్ర, జయరాంలు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుదవారం స్థానిక స్వాతిక్లినిక్ లో మెగా క్యాంపుకు సంబంధించిన కరపత్రాలను విడుదలచేశారు. ఈ క్యాంపు డాక్టర్ శింగనమల నాగమణి జ్ఞాపకార్థంతో పట్టణంలోని ఉషోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు. ఈ శిబిరంలో వైద్యులు శ్రీనాథ్, వినాయక్, రేఖ, ప్రదీప్ రెడ్డి, ఆనంద్ లు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో యువర్స్ పౌండేషన్ కోశాదికారి వెంకటనాగార్జున, పీఆర్ఓ రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్, సభ్యులు డాక్టర్ బీవీ సుబ్బారావు. చాంద్ బాషా. లక్ష్మినారాయణ, మోహన్, వైకేశ్రీనివాసులు, బండ్లపల్లిరంగనాథ్, ఓవీప్రసాద్, కేతాలోకేశ్, గర్రెరమేశ్ పాల్గొన్నారు.

# పోస్టల్ ఇన్సూరెన్స్ ప్రజలకు ఉపయోగం- పోస్టల్ ఎస్పీ రెడ్డిబాష

సోమందేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



గ్రామీణ ప్రజలకు పోస్టల్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పిస్తున్న పోస్టల్ అధికారులు

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు పోస్టల్ ఇన్సూరెన్స్ ఎంతో ముఖ్యం అని హిందూపురం పోస్టల్ ఎస్పీ రెడ్డిబాష పేర్కొన్నారు, మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌లో బుధవారం పోస్టల్ సిబ్బంది,ప్రజలతో సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్పీ రెడ్డిబాష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు పోస్టల్ ఇన్సూరెన్స్ ఎంతో అవసరం అని,ఈ ఇన్సూరెన్స్ వలన గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు,ఈ నెల 18 నుండి 20 వరకు నిర్వహించే పోస్టల్ బీమా సంకల్ప డ్రైవ్ లో ప్రజలతో ఎక్కువ మొత్తంలో ఇన్సూరెన్స్ చేయించాలని బిపిఎం లకు తెలిపారు ఎస్పీ రెడ్డిబాష,ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్స్ నరసింహమూర్తి,శేఖర్‌లకు శాలువాతో సన్మానించి,అవార్డ్స్ అందించారు. రెడ్డిబాష,ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మల్లికార్జున, ఐపిఓ అనిల్‌రెడ్డి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు, సబ్ పోస్ట్ మాస్టర్ జనార్దన్,బీపీఎంలు శ్రీరాములు,నంద కిషోర్,నగేష్,కిషోర్ నాయక్, శ్రీనివాసులు, జయశ్రీ, సంధ్య, నీష్మ, సిద్దప్ప, ప్రజలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అనారోగ్య కారకం, చట్టరిత్యా నేరం

-బూదగవిలో గ్రామంలో అవగాహన కార్యక్రమం

-హాజరైన ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ. చిత్రంలో ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి ఉన్నారు.

బాల్య వివాహాలు అనారోగ్య కారకం, అనర్థ దాయకం, చట్ట రిత్యా నేరమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్. శ్రీదేవి, పెద్ద కౌకుంట్ల పీహెచ్ సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని పీర్ల చావిడివద్ద బుధవారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిచందన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా టీనేజ్ ప్రెగ్నెన్సీలు కలిగి మాతా శిశు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. బాలికలు, లింగ, విద్య, పోషణ, వైద్యం తదితర విషయాల్లో వివక్షకు గురవుతున్నారన్నారు. మగ పిల్లవాడే వారసుడిగా ఉండాలన్న మూఢ నమ్మకాల కారణంగా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తెలిసిన వెంటనే బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారని ఇది చట్టరిత్యా నేరమన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, గౌరవిదాద్దమన్న నినాదాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చత్రగుడి చిరంజీవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజేశ్వరి, అరుణ, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాంక, ఏఎన్ఎం మంజుల, అంగన్‌వాడీ కార్యకర్తలు పుష్పావతి, ఉలిగేశ్వరి, మహిళా పోలీస్ రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, లాల్‌బీ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ప్రారంభమవుతున్న దృష్ట్యా నీటి చలివేంద్రం ఏర్పాటు

- రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన ఇంచార్జ్ తహశీల్దార్ భోగనగౌడ్

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నీటి చలివేంద్రం ప్రారంభించిన తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, మత పెద్దను సన్మానించిన దృశ్యం

పట్టణంలోని కూరగాయల మార్కెట్ మండి ప్రాంతంలో పి.జి.ఎస్.మాబు తన సొంత ఖర్చుతో శుద్ధ నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం మధ్యాన్నం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్‌భోగనగౌడ్ మతపెద్దతో కలిసిరిబ్బన్‌కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహశీల్దార్ భోగనగౌడ్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సొంతఖర్చుతో నీటిచలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా పి.జి.ఎస్.మాబు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం గడిచిన 9 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కాగా మధ్యాన్నం స్థానికులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

# గోరంట్లలో...పండిట్ దీనదయాళ్ సమర్పణ దివస్ వేడుకలు

- మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

గోరంట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణ బిజెపి కార్యాలయంలో బుధవారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సమర్పణ దివస్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండల అధ్యక్షుడు బోయ లక్ష్మినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండిట్ దీనదయాళ్ గురించి కార్యకర్తలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, నాగరాజుయాదవ్, కాచర్ల హరీష్, ఈశ్వర్‌రెడ్డి, నాగరాజు, సాయినాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజనమ్మ, పార్వతి బాయి, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు →



# గార్మెంట్స్ డిజైనింగ్ శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు

- శిక్షణా శిబిరాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్



మహిళలకిస్తున్న శిక్షణను పరిశీలిస్తున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్



శిక్షకునితో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

గార్మెంట్స్ డిజైనింగ్ శిక్షణతో మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్ అన్నారు. డీఆర్‌డీఏ సెర్ప్ ఆధ్వర్యంలో పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళలకు జరుగుతున్న 10 రోజుల గార్మెంట్ డిజైనింగ్ శిక్షణా శిబిరాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్ రవి, శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి శిక్షణ అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో మహిళలకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తమ కాళ్లమీద తాము నిలబడాలనే ఆశయం కల్గిన మహిళలకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కుట్టుపై అవగాహన ఉన్న మహిళలు డిజైనింగ్‌లో శిక్షణ పొంది మంచి డిజైన్లతో వస్త్రాలను కుట్టి విక్రయించి ఆదాయాన్ని పొందవచ్చన్నారు. రెండు రోజుల్లో మొదటి బ్యాచ్‌కు శిక్షణ ముగుస్తోందని త్వరలోనే రెండవ బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభమవుతుందని ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డు అందుకున్న దేవాన్ష్

- సైన్సులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివేకానంద పాఠశాల విద్యార్థి

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సినీ హీరో శ్రీకాంత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా యంగ్ జీనియస్ అవార్డు అందుకొంటున్న విద్యార్థి దేవాన్ష్

ఉరవకొండ పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న పట్టణానికి చెందిన విద్యార్థి దేవాన్ష్ సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డును అందుకున్నాడు. ఇటీవల జరిగిన సర్ సి.వి.రామన్ పోటీ పరీక్షల్లో సైన్సు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన దేవాన్ష్‌కు ఈనెల 3వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు యంగ్ జీనియస్ అవార్డును అందించి సత్కరించారు. అతి పిన్నవయసులోనే సైన్సులో రాణిస్తున్న విద్యార్థి దేవాన్ష్‌ను వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నాగరత్న, ప్రధానోపాధ్యాయులు రవీంద్రరెడ్డి అభినందించారు. విద్యార్థి తల్లిదండ్రులు మారుతి, యమున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టెండర్లు పిలువకుండా పనులు అప్పగించడం సరైంది కాదు

-ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్

గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లకు సంబంధించి టెండర్లు పిలువకుండా అధికారులు వారికి ఇష్టమొచ్చిన వారికి పనులు అప్పగిస్తున్నారని ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్ ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రసిద్ధ ఆలయాల్లో ఏ పనులు చేయించాలన్నా తప్పనిసరిగా బహిరంగ టెండర్లు నిర్వహించి పనులు కేటాయించాల్సి ఉంటుందని అయితే ఇక్కడ అందుకు భిన్నంగా చలువ పందిళ్ల ఏర్పాటు పనులను గుట్టుచప్పుడు కాకుండా అప్పగించారని వాపోయారు. ఈ విషయమై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రేణుమాకులపల్లిలో కడుపునొప్పి తాళలేక వృద్ధురాలు ఆత్మహత్య

-శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహం

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన వృద్ధురాలు బోయ లక్ష్మిదేవి

మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామానికి చెందిన బోయ లక్ష్మిదేవి (65) అనే వృద్ధురాలు ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గత కొంత కాలంలో తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందుతాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహానికి ఉరవకొండ ఆసుపత్రికి తరలించి ఇక్కడ శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి భర్త పర్వతయ్య ఇదివరకు చనిపోగా కొడుకు రాజు ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పోస్టుకార్డుల ఉద్యమంలో... యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం

-వెంటనే పిఆర్‌సి కమిషన్ చైర్మన్‌ను నియమిస్తూ, 29 శాతం ఐఆర్ ప్రకటించాలి -పులేరు హైస్కూల్లో...యూనియన్ ఆఫ్ టీచర్స్ ఫెడరేషన్ నేతల డిమాండ్



పోస్ట్‌కార్డులను చూపుతున్న యూనియన్ నేతలు

గోరంట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలపై జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ క్రిష్టప్ప ఆధ్వర్యంలో 300 పోస్ట్ కార్డులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గోరంట్ల తపాలా కార్యాలయం బాక్స్‌లో వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వం అని నిరూపించుకోవాలంటే 12వ పిఆర్‌సి కమిషన్ చైర్మన్‌ను నియమిస్తూ 29 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలి. 57 ప్రకారం 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారికి ఓపిఎస్‌ను అమలు చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వీటిపై నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పోస్ట్ కార్డులను పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలాధ్యక్షులు చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ట్రెజరర్ రామకృష్ణ, శ్రీధర్‌రావు, ఆంజనేయులు, రామాంజనేయులు, క్రిష్టప్ప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను చదివించండి భవిష్యత్తుకు పునాదులు వెయ్యండి

బ్రహ్మ సముద్రం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం నందు కళ్యాణ్ దుర్గం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న ఆదేశాల మేరకు బ్రహ్మనముద్రం మండలంలోని ప్రతి సచివాలయం నందు బాల్య వివాహ ముక్తభారత్100 రోజులు ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా బాల్య వివాహం ఒక సాంఘిక దురాచారం మరియు నేరం బాల్య వివాహం చట్టవిరుద్ధం మరియు నేరం బాలికల విద్య రక్షణ ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకం అందువల్ల అమ్మాయికి 19 సంవత్సరాల అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయ్యే వరకు పెళ్లిళ్లు చేయకూడదు ఈ విధంగా చేయడం వల్ల బాలికల భవిష్యత్తు దెబ్బతింటుంది ప్రతి ఆడపిల్లను కనీసం డిగ్రీ వరకైనా చదివించి వారి జీవనోపాధికి పునాదులు వేస్తారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం నందు ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సచివాలయ సిబ్బంది ఎంపీపీ ఎస్ స్కూల్ టీచర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం ఆశాలు కిషోర్ బాలికలు వారి తల్లిదండ్రులు మొదలగువారు హాజరు కావడం జరిగింది

# పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం తక్కువ ప్రయోజనాలు ఎక్కువ

హిందూపురం డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ రెడ్డి భాషా



పోస్టల్ సూపర్డెంట్ రెడ్డి భాషను సన్మానిస్తున్న సిబ్బంది

పెనుకొండ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమి యం తక్కువ ప్రయోజనాలు ఎక్కువ అని హిందూపురం డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ రెడ్డి భాషా తెలిపారు. బుధవారం పెను కొండ సబ్ డివిజన్ కార్యాలయంలో పోస్టల్ సూపర్డెంట్ రెడ్డిభాష ఆధ్వర్యంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సమావే శంలో సబ్ డివిజన్ పరిధిలోనీ తపాలా సిబ్బంది పెనుకొండ ఎస్ ఓ,రొద్దం ఎస్ ఓ,పెనుకొండ ఫోర్ట్ ఎస్ ఓ,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి ఎల్ ఐ) రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ పి ఎల్ ఐ)పై సూపర్డెంట్ రెడ్డి భాష అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పిఎల్ఐ, ఆర్పిఎల్ఐ,ప్రవేశ పెట్టడం జరిగిందని,వీటిపై ఈనెల18వ తేదీ నుండి20 వ తేదీ వరకు నిర్వహించే మేళాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల చేత ఎక్కువ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించి ప్రజలకు మేలు చేకూర్చాలని పోస్టల్ సిబ్బంది,బిపిఎంలకు తెలిపారు.పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇది ప్రతి కుటుంబానికి ఒక ధీమా అనే నినాదంతో కార్యక్రమంను ప్రజల మధ్యకు, ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ రెడ్డి భాషను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సహాయ సహకారాలు అందించిన ప్రజలకు పోస్టల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ పి ఓ అనిల్ రెడ్డి, హిందూపూర్ డివిజన్ పోస్టల్ ఏఎస్పి మల్లికార్జున,పెనుకొండ పోస్ట్మాస్టర్ పి.వి రమణ, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలి

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

గ్రామంలో ఎవరైనా బాల్యవివాహాలు జరిపితే కఠినంగా చర్యలు తీసుకోవ డమే కాక వారిపై కేసులు బనాయిస్తారని అలాంటివి జరిగితే వైద్యశాఖ శ్రీ సంక్షేమ శాఖకు తెలియజేయాలని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించా రు. మంగళవారం వెంకట గారి పల్లి సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సం లోపు వయస్సున్న బాలికలకు లేదా 21 సం లోపు వయస్సు గల బాలురకు చేసే వివాహాన్ని " బాల్య వివాహం " అంటారు. చట్ట రీత్యా ఇది నేరమైనప్పటికీ , మన దేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆచారం ఇంకా కొనసాగుతూనే ఉంది. బాల్య వివాహాల వల్ల బాలికల శరీరం గర్భం దాల్చుటకు సిద్ధంగా వుండదని. దీనివల్ల తల్లి బిడ్డల మరణాలు సంభవించే ప్రమాదం వుందని. రక్త హీనత వంటి సమస్యలు వస్తాయని, చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు పడటంతో పిల్లలు మానసిక ఆందోళనకు గురి అవుతారని వివరించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి. లక్ష్మిదేవమ్మ, సిహెచ్ఓ .శివరామ్, సూపర్ వైజర్లు, చంద్రకళ, బీవీ రమణ, అంగన్వాడీ కార్యకర్త అరుణ,ఈశ్వరమ్మ, ఆశా కార్యకర్త లక్ష్మి దేవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

